
ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు


కేశనకుర్రుపాలెంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఉప్పలగుప్తంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సంపదరావు తదితరులు


తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్‌లో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు


యానాంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్‌ఏఓ మునిస్వామి తదితరులు

పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్

- ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు
- వాడవాడలా జోరుగా సేవా కార్యక్రమాలు

అమలాపురం టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురంలో శనివారం జరిగిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకల్లో మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక హైస్కూలు సెంటరులోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నిలువెత్తు విగ్రహానికి మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హైస్కూలు సెంటరు నుంచి గడియారం స్తంభం సెంటరు వరకూ పాదయాత్ర నిర్వహించి డాక్టర్ వైఎస్సార్‌కి జేజేలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పేదల గుండెల్లో నాటికీ నేటికీ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ దేవుడిగా నిలిచిపోయారంటూ కొనియాడారు. గడియారం స్తంభం సెంటరులో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు తోరం గౌతమ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన రక్తదాన శిబిరాన్ని మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. ఆస్పత్రిలోని రోగులకు మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావులు పండ్లు, పాలు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్, రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్‌పర్సన్ కుడుపూడి సత్య శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవాస భారతీయుల నివాళి

అల్లవరం: ఖతార్ దేశంలో కోనసీమ జిల్లాకు చెందిన ప్రవాస భారతీయులు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఖతార్ వైఎస్సార్ సీపీ కన్వీనర్ దొండపాటి శశికిరణ్ ఆధ్వర్యంలో కట్టా నాగబాబు, నల్లి నాగేశ్వరరావు, జయరాజ్, లక్ష్మణ్ తదితరులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

అల్లవరంలో...

అల్లవరం: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించారని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. రైతు దినోత్సవం పురస్కరించుకుని కోడూరుపాడు సెంటర్లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, పినిపే శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 100 మంది వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమం ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: మండలంలోని పేరూరు విశ్వేశ్వర అగ్రహారం సెంటర్‌లో మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి విశ్వరూప్, డాక్టర్ పినిపే శ్రీకాంత్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బండారులంకలో సొసైటీ అధ్యక్షుడు దంగేటి బుల్లబ్బులు, చేనేత సంఘం అధ్యక్షుడు చింతా ఉమామహేశ్వరరావు, సరెళ్ల రామకృష్ణ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

ముమ్మిడివరం: నియోజకవర్గంలో రైతు భరోసా కేంద్రాల వద్ద మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని అన్నదాతలు రైతు దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక పోలమ్మ చెరువు వద్ద గల మహానేత కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహానేత రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జెడ్పీటీసీ కుడిపూడి శివశంకరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు పెయ్యల చిట్టిబాబు, పెన్మత్స చిట్టిరాజు, బొంతు సత్య శ్రీనివాస్, వేటుకూరి బోసురాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తంలో జరిగిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ గెద్దం సంపదరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్.కొత్తపల్లి, వాడపర్రు గ్రామాల్లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి పినిపే జయరాజ్, కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ దుర్గ, వంగా గిరిజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: మండలంలోని 19 రైతు భరోసా కేంద్రాల వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేశనకుర్రుపాలెంలోని సెంటర్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిన్నంరాజు బాబ్జిరాజు, ఇందుకూరి రంగరాజు, మోకా రవి తదితరులు పాల్గొన్నారు. ఐ.పోలవరంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పాత యింజరం పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాళ్లరేవు: జనహృదయనేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని ఎంపీపీ రాయుడు సునీత అన్నారు. స్థానిక చెరువుగట్టు సెంటర్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవింకుమార్, రాయుడు గంగాధర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆస్పత్రిలోని రోగులకు నేతలు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

యానాం: కేంద్రపాలిత ప్రాంతం యానాంలో మహానేత, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యానాం-ద్రాక్షారామ రహదారిలో బైపాస్ సెంటర్‌కు ముందు ఏర్పాటుచేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలువెత్తు కాంస్య విగ్రహానికి ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం, మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చంద్రరావు, ఎన్‌ఆర్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాట్రేనికోన: మండలంలోని పల్లంలో ఎంపీపీ పాలెపు లక్ష్మీ, కందికుప్పలో జెడ్పీటీసీ నేల కిషోర్‌ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో చెయ్యేరు, పెనుమల్లే, లక్ష్మీవాడ, బంటుమిల్లి, ఉప్పూడి, కాట్రేనికోన, బలుసుతిప్ప తదితర గ్రామాల్లో నాయకులు, పార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


అమలాపురం హైస్కూలు సెంటరులోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్య నారాయణరావు తదితరులు


వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ముమ్మిడివరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


అల్లవరం ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1987-88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

ముమ్మిడివరం: జీవన గమనంలో ఉద్యోగ, వ్యాపారాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన చిన్ననాటి మిత్రులంతా ఒక్కచోటకు చేరి సందడి చేశారు. ముమ్మిడివరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1970-75 సంవత్సరాల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో శనివారం కలుసుకున్నారు. ఒరేయ్ ఏం చేస్తున్నావు..? ఎక్కడ ఉంటున్నావు? పిల్లలెంత మంది అంటూ ఒకరినొకరు యోగ క్షేమాలు అడుగుతూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. స్నేహమేరా జీవితం-స్నేహమేరా శాశ్వతం అంటూ చాటి చెప్పారు. అలనాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కోర్ల సుబ్బారావు, జేజే జయదానం, చివుకుల రామం, సలాది దొరయ్యనాయుడు, జి.పాల్, వైసీ రామన్న, జగతా కేశవరావు, పెద్దింటి శోభనాద్రిచార్యులు, మహావాది సుబ్రమణ్యశాస్త్రిలను దుశ్సాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి కమల కుమారి, ఎంఈఓ బొజ్జారమణశ్రీ, పాఠశాల హెచ్ఎం డి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: అల్లవరం ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వరహాలు, పూర్వ విద్యార్థి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన గురువులు, తోటి స్నేహితులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంగళంపల్లి సుబ్రహ్మణ్యం, కడలి శ్రీమన్నారాయణ, కంకిపాటి గణపతిరామారావు, కంచర్ల శ్రీనివాసరావు, కొల్లు వెంకటరమణ, రాజాజీ, రుద్రరాజు సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- చొల్లంగిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం


చొల్లంగిపేటలో స్థానిక మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్

తాళ్లరేవు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ తెలిపారు. చొల్లంగిపేట పంచాయతీలో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎస్సీపేటలో విద్యుత్ స్తంభాలు వేయించాలని, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. మహిళలు ఎమ్మెల్యే పొన్నాడకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు టేకిమూడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కడియాల, మాజీ సర్పంచ్ మైదు హరిబాబు, బూరెల వెంకట్రాజు, కొపనాతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యానాంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఎమ్మెల్యే ఫిర్యాదు


కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ అశోక్

యానాం: యానాం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముందుకు సాగనివ్వకుండా అధికారులు సహాయ నిరాకరణ చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫిర్యాదు చేశారు. న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో హోంమంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ల్యాడ్, తదితర ప్రభుత్వ నిధులు మంజూరైనా పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. దీంతో రహదారులు, డ్రెయినేజీలు తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం అమలు జరగక రోగులకు కార్పొరేట్ వైద్యం అందడం లేదన్నారు. చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న గాంబ్లింగ్ సెంటర్‌లను మూసివేయించాలని కోరారు. ఎస్సీల గృహాలకు రుణాలు మంజూరు చేయాలని, మత్స్యకారుల వేట నష్ట పరిహారం వారి బ్యాంకు అకౌంట్లలో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

బైపాస్ రోడ్డులో చెత్త తొలగింపునకు చర్యలు


అమలాపురం బైపాస్ రోడ్డులో చెత్తను వెనక్కి నెట్టుతున్న మినీ ప్రొక్లెయిన్

సాక్షి ఎఫెక్ట్

అమలాపురం టౌన్: అమలాపురం బైపాస్ రోడ్డులో కంపోస్టు యార్డు, నల్ల వంతెన వరకూ రోడ్డుకు ఇరువైపులా కొందరు విచక్షణా రహితంగా పారేస్తున్న ఖాళీ కొబ్బరి బొండాలు, చెత్త మూటలను మున్సిపాలిటీ అధికారులు ఎట్టకేలకు తొలగించారు. బైపాస్ రోడ్డు డస్ట్ బిన్‌లా తయారవుతోందని రెండు రోజుల కిందట 'తప్పు ఎవరిది..?' అనే శీర్షికతో సాక్షి ప్రచురించిన కథనానికి కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు స్పందించి చర్యలు చేపట్టారు. తొలుత రోడ్డుపైకి చొచ్చుకొస్తున్న చెత్తను మున్సిపాలిటీ మినీ ప్రొక్లెయిన్‌తో వెనక్కి నెట్టి ఎగదోయిస్తున్నారు. రెండు రోజుల తర్వాత మొత్తం చెత్తను అక్కడి నుంచి తొలగించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు తెలిపారు. బైపాస్ రోడ్డులో చెత్త వేయకుండా ఇక నుంచి నిఘా పెట్టి వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండండి


పాశర్లపూడిలంకలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న భారతలక్ష్మి

మామిడికుదురు: డెంగీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ అధికారిణి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సీహెచ్‌వీ భారతలక్ష్మి సూచించారు. ఆమె శనివారం లూటుకుర్రు పీహెచ్‌సీని సందర్శించారు. డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి దానిపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కుష్ఠు వ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. కుష్ఠు వ్యాధి అనుమానితుల నుంచి శాంపిల్స్ సేకరించి పంపించాలన్నారు. వర్షాకాలం కావడంతో డెంగీ వ్యాధి ప్రబలే ప్రమాదం ఉందని, దీనిపై ప్రజలకు చైతన్యం కలిగించాలని సూచించారు. కార్యక్రమాల్లో డాక్టర్లు ఎం.స్పందన, డీవీ సత్యం, ఎస్‌టీఎల్‌ఎస్ రాఘవేంద్ర, ఎస్‌యూఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

అరుణాచలం తీర్థయాత్ర



కొత్తపేట: శ్రావణ పూర్ణిమ సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి అరుణాచలం యాత్ర ప్రత్యేక స్పెషల్ బస్ సర్వీసు నడుపుతున్నట్టు ఆ డిపో మేనేజర్ కేడీఎంఎస్ కుమార్ తెలిపారు. శనివారం కొత్తపేటలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ విశిష్టత, భక్తుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని అక్కడికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్ సర్వీసు నడుపుతున్నట్టు తెలిపారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 2 వరకూ 4 రోజుల యాత్రలో తిరుత్తణి, కాంచీపురం, అరుణాచలం, శ్రీపురం, శ్రీకాళహస్తి, విజయవాడ క్షేత్రాలను దర్శనం చేయిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక యాత్రకు సంబంధించి సూపర్ లగ్జరీ బస్ సర్వీసు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టిక్కెట్ ధర రూ.3,000 అని పేర్కొన్నారు. అరుణాచలం యాత్రకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. టిక్కెట్లు, ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్, సెల్ 7382911871కు ఫోన్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు


టిప్పర్‌ను ఢీకొని రోడ్డుపై పడిపోయిన యువకుడిని లేవదీస్తున్న స్థానికులు

తాళ్లరేవు: జాతీయ రహదారి 216లో సుంకరపాలెం జంక్షన్ వద్ద ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని ఒక యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కరప మండలం సిరిపురం గ్రామానికి చెందిన యజ్జల సాయి తన స్నేహితులతో కలిసి యానాం వచ్చాడు. బైక్‌పై ప్రయాణిస్తున్న సాయి సుంకరపాలెం జంక్షన్ వద్ద ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్నాడు. ప్రమాదంలో సాయి తలకు తీవ్ర గాయమైంది. అక్కడే ఉన్న సుంకరపాలెం వర్తక సంఘం అధ్యక్షుడు నామా గోపాలకృష్ణ తదితరులు కలిసి హుటాహుటీన సాయిని యానాం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నాడు. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్క కరిచి ఇద్దరికి గాయాలు

అమలాపురం టౌన్: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో కుక్కల సంచారం పెరిగిపోయిందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కాలనీకి చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడిపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. శనివారం అదే కాలనీలో మణిబాబు, విజయదుర్గ అనే ఇద్దరి వ్యక్తులను కుక్క కరవడంతో తీవ్రంగా గాయపడ్డారు.

క్లుప్తంగా

ఓఎన్‌జీసీ స్టడీ టూర్‌కి ఎంపీ అనురాధ


ఎంపీ అనురాధని సత్కరించి పుస్తకాన్ని అందిస్తున్న ఓఎన్‌జీసీ అధికారి

అల్లవరం: బెంగుళూరులో రెండు రోజుల పాటు జరిగే ఓఎన్‌జీసీ స్టడీ టూర్‌కి ఎంపీ, కేంద్ర పెట్రోలియం మరియు గ్యాస్ స్టాండింగ్ కమిటీ సభ్యులు చింతా అనురాధ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అనురాధని ఓఎన్‌జీసీ అధికారులు సత్కరించారు.

చొల్లంగిపేటలో తాగునీటి ట్యాంకు ప్రారంభం

తాళ్లరేవు: తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న చొల్లంగిపేట పంచాయతీ ఎస్సీపేట వాసుల కల నెరవేరింది. స్థానిక కాలనీలో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన తాగునీటి ట్యాంకును ఎమ్మెల్యే పొన్నాడ ప్రారంభించారు. ఆయన స్వయంగా కుళాయిలో తాగునీరు పట్టి స్థానిక మహిళలకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందెళ్ల గంగాభవాని, ఎంపీటీసీ సభ్యురాలు కడియాల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు


సమనస గ్రామంలో రోడ్డుపై గుంతల్ని పూడ్చుతున్న దృశ్యం

అమలాపురం రూరల్: మండలంలోని సమనస గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మిలను గ్రామస్తులు గుంతలమయమైన స్థానిక రోడ్డును బాగు చేయించమంటూ కోరారు. వారిద్దరూ వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారిద్దరికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారిణి కృష్ణకుమారి

అమలాపురం రూరల్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వస్తున్న ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి వి.కృష్ణకుమారి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అమలాపురం, అంబాజీపేట, అయినవిల్లి, ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాలకు చెందిన కార్యదర్శులతో డీపీవో కృష్ణకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సీహెచ్ ఎన్వీ కృష్ణారెడ్డిలు వర్క్‌షాప్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు.

10న ఐటీఐ అభ్యర్థులకు కౌన్సిలింగ్

యానాం: యానాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో వివిధ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశానికి ఈనెల 10న అభ్యర్థులకు ఆన్‌లైన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణసుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైర్‌మెన్, మెకానిక్ మోటార్ వెహికల్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(సీఓపీఏ), ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ కోర్సులకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పి.గన్నవరం: విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజయవాడ డీసీపీ మోకా సత్తిబాబు అన్నారు. కోనసీమలోని 8 మండలాలకు చెందిన 40 మంది టెన్త్ టాపర్లకు శ్రీచారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ మోకా రమాదేవి ఆధ్వర్యంలో శనివారం పి.గన్నవరం గ్రేస్ డిగ్రీ కళాశాలలో ప్రతిభా పురస్కారాల అభినందన సభ నిర్వహించారు. విజయవాడ డీసీపీ మోకా సత్తిబాబు, రమాదేవి దంపతులు టెన్త్ టాపర్లకు నగదు బహుమతి, సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వారు అభినందించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎస్.శ్రీచరణ్, ప్రిన్సిపాల్ పీవీఆర్ నాయుడు, గోసంగి బంగార్రాజు, గెద్దం ప్రదీప్, ఎస్.వెంకటేశ్వరరావు, పరమట నాని, బయ్యా మోహన్, అజయ్ భూషణ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.